# చంద్రగిరి శిఖరం



బిభూతిభూషణ్ బంధోపాధ్యాయ

# చంద్రగిరి శిఖరం

బిభూతి భూషణ్ బందోపాధ్యాయ

తెలుగు: కాత్యాయని

ధర : 50

మొదటి ముద్రణ : ఆగస్టు 2010

మూలం : చందేర్ పహార్

ప్రతులకు వివరాలకు : హైదరాబాద్ బుక్ ట్రస్ట్
ప్లాట్ నెం. 85, బాలాజీనగర్, గుడిమల్కాపూర్,
హైదరాబాద్ – 500 067
ఫోన్ : 23521849
www. hyderabadbooktrust.blogspot.com

# ఒక మాట

బిభూతి భూషన్ బందోపాధ్యాయ పేరు వినగానే తెలుగు పాఠకులకు రెండు అపురూపమైన నవలలు గుర్తొస్తాయి–పథేర్ పంచాలి, వనవాసి, ఆ రచనలతో పోల్చి చూసినప్పుడు ఈ 'చంద్రగిరి శిఖరం' (చందేర్ పహార్) కాస్త భిన్నమైనదిగా తోచవచ్చు. ఇది పూర్తిస్థాయి సహసగాథ కావటం వల్ల అలా అనిపిస్తుంది. కానీ, కొంచెం లోతుగా పరిశీలించి చూస్తే, బిభూతి భూషణుడి జీవన తాత్వికతా, ప్రకృతితో ఆయనకున్న గాఢమైన అనుబంధమూ ఈ మూడు నవలల్లోనూ సమానంగానే ప్రతిఫలించాయని అర్థమవుతుంది.

'పథేర్ పాంచాలి' లోని అపూ 'వనవాసి' లోని సత్య చరణ్, ఈ 'చందేర్ పహార్' లోని శంకర్ – వీళ్ళందరి జీవన దృక్పథమూ ఒక్కటే. భవిష్యత్తుపై చెదరని ఆశతో, దృఢ సంకల్పంతో నిరంతర పయనం సాగించే యాత్రికులు వాళ్ళు. ఈ దారిలో ఎదురయ్యే ప్రతి జీవితానుభవాన్నీ విలువైన పాఠాలుగా స్వీకరించటం వాళ్ళ స్వభావం. ఈ వ్యక్తుల జీవనయానాన్నీ, అద్భుతమైన ప్రకృతి చిత్రణనూ మేళవించి అల్లిన రచనలు బిభూతి భూషణ్‌వి.

ప్రకృతి సౌందర్యాన్ని దర్శించటంలో ఈ రచయితదొక విలక్షణమైన దృష్టి ప్రకృతిలోని అన్ని పార్శ్వాల్లోనూ, అన్ని శక్తుల్లోనూ వ్యక్తమయ్యే సౌందర్యాన్ని ఆ స్వాదించి, పాఠకుల అనుభూతికి అందించగలడాయన. పూలవనాలూ, కీకారణ్యాలూ, వెన్నెల రాత్రులూ, కార్చిచ్చు జ్వాలలూ, జలపాతాలూ, అగ్ని పర్వతాలూ.... ప్రకృతిలోని ప్రతి అంశాన్నీ మానవ జీవితంలోని వెలుగునీడలంత సహజంగా స్వీకరించి, ప్రేమించగలడాయన. ఈ తాత్వికతే ఆయన రచనలకు గొప్ప గాఢతనూ, సౌందర్యాన్నీ చేకూర్చింది.

'పథేర్ పాంచాలి' లో బెంగాల్ పల్లెసీమల ప్రకృతి దృశ్యాలనూ, 'వనవాసి' లో లవటులియా, మోహన్‌పురా ప్రాంతాల అరణ్య శోభనూ వర్ణించిన బిభూతి భూషణ్, ఆఫ్రికన్ అడవుల భయద సౌందర్యాన్ని తన

'చందేర్ పహార్' లో దృశ్యమానం చేశాడు. శంకర్ అనే బెంగాలీ యువకుడు ఆఫ్రికన్ అరణ్యాల్లోని 'చందేర్ పహార్' అనే పర్వతాన్ని అధిరోహించాలన్న ఆశతో సాగించిన సాహసయాత్రను ఉత్కంఠ భరితంగా వర్ణిస్తుంది. ఈ నవల. ఐతే, ఇది కేవలం కాలక్షేపాన్ని అందించే సాహస గాథ వంటిది కాదు. ప్రకృతితో గాఢమైన అనుబంధం ద్వారా మానవ స్వభావానికి చేకూరే సౌకుమార్యాన్నీ, స్వార్థ రాహిత్యాన్నీ, తాత్విక దృష్టినీ గురంచి ఎంతో సున్నితంగా చెప్తుందీ నవల.

'వనవాసి' బిభూతి భూషణుడు వర్ణించిన అటవీ సౌందర్యం, ఆయన ప్రత్యక్షంగా చూసి, సంచరించిన బెంగాల్ సరిహద్దు ప్రాంతాలది. కానీ, తానెన్నడూ చూడని ఆఫ్రికన్ అడవులను కూడా అంతే అద్భుతంగా చిత్రించగలగటం 'చందేర్ పహార్' లోని విశేషం. దేవదేశాలలోని ప్రకృతి విశేషాలనూ, చారిత్రక విషయాలనూ క్షుణ్ణంగా అధ్యయనం చెయ్యటం వల్ల ఆయన ఈ నవలను ఇంత సహజంగా రాయగలిగాడు. ఆఫ్రికన్ అడవులు, ఎడారుల్లోని ప్రమాద భరిత వాతావరణాన్నీ. ప్రకృతి సౌందర్యాన్నీ అతి నైపుణ్యంతో మేళవించి రూపొందించిన కథావస్తువును ప్రవాహసదృశమైన శైలిలో చిత్రించిన ఈ నవల పాఠకులను ఉద్వేగభరితుల్ని చేస్తుంది. బిభూణ భూషణుడి రచనలతో తెలుగు పాఠకుల అనుబంధాన్ని ఈ నవల మరింత గాఢతరం చేస్తుందని నమ్ముతున్నాం.

హెచ్ బి టి

శంకర్ ఓ పల్లెటూరి కుర్రాడు. ఇటీవలనే ఎఫ్.ఎ పరీక్ష పాసై గ్రామానికి తిరిగొచ్చాడు. పొద్దుటిపూటంతా స్నేహితులతో కబుర్లు చెప్పుకుంటూ తిరగటం, మధ్యాహ్నం భోజనం చేసి ఓ కునుకు తియ్యటం, సాయంత్రమవుతుండగా నదిలో చేపలు పడుతూ కాలక్షేపం చెయ్యటం–ఇదీ అతని దినచర్య.

వైశాఖ మాసం పూర్తవబోతుండగా ఓ రోజు తల్లి అతని దగ్గరికొచ్చి, "మీ నాన్నగారి వంట్లో బొత్తిగా బావుండటం లేదురా, శంకర్! నిన్ను పై చదువులకు పంపడమెట్లాగో నాకేమీ తోచడం లేదు. మనకు డబ్బులొచ్చే మార్గమేముంది చెప్పు? నువ్వేదన్నా ఉద్యోగం చూసుకుంటే బావుంటుంది." అంది.

అమ్మ మాటలతో పరిస్థితి అర్థమై, ఆలోచనలో పడ్డాడు శంకర్. ఆమె చెప్పింది నిజమే. కొన్ని నెలలనించీ నాన్న ఆర్యోగం బావుండటం లేదు. తనను కలకత్తాలో చదివించటం ఇప్పుడిక ఆయన వల్లనయ్యే పనికాదు. ఇప్పుడు తన పరిస్థితేమిటి? ఉన్నపళాన తనకు ఉద్యోగం ఇచ్చే వాళ్ళెవరు? అతనికి దిక్కుతోచటం లేదు.

అది 1909వ సంత్సరం. మొదటి ప్రపంచ యుద్ధం రావటానికి ఐదేళ్ళముందు కాలం. ఉద్యోగావకాశాలు కొద్దో గొప్పో ఉంటూనే ఉన్నాయి.

శంకర్ వాళ్ళ గ్రామంలోని ఒకాయన శ్యామ్‌నగర్‌లోనో, నైహతీలోనో ఓ జనపనార మిల్లులో పనిచేస్తున్నాడు. ఆయన భార్యను శంకర్ వాళ్ళమ్మ కలిసి, కొడుక్కి ఉద్యోగం చూడమని అడిగింది. తప్పకుండా భర్తతో చెప్తానని హామీ ఇచ్చిందావిడ. మర్నాడు ఆ వ్యక్తి శంకర్ వాళ్ళింటికొచ్చి, తనకు చేతనయినంత సాయం చేస్తానని మాట ఇచ్చాడు.

అందరు పిల్లల్లాంటివాడు కాదు శంకర్. వాళ్ళస్కూల్లో జరిగే అన్ని

ఆటలపోటీల్లోనూ అతనే ముందుండేవాడు. గత ఏడాది జిల్లాస్థాయి హై జంప్ పోటీల్లో గెలిచి, మెడల్ తెచ్చుకున్నాడు. ఆ ప్రాంతమంతటిలోనూ శంకర్ వంటి ఫుట్‌బాల్ ఆటగాడు లేడు. ఈత లోనూ అతనితో పోటీపడగలవాళ్ళు అరుదనే చెప్పాలి. చెట్లెక్కటమూ. గుర్రస్వారీ, బాక్సింగ్... అన్నిట్లోనూ శంకర్‌కు ఎదురులేదు. కలకత్తాలో చదువుకున్నన్ని రోజులూ వై యం సి ఎలో బాక్సింగ్ క్లాసులకు హాజరయ్యేవాడు. ఈ వ్యాపకాలన్నిటి మూలాన చదువులో కాస్తంత వెనకబడి, సెకెండ్‌క్లాసులో పాసయ్యాడు.

ఐతే, ఒక సబ్జెక్టులో మాత్రం శంకర్ అపారమైన పరిజ్ఞానాన్ని సంపాదించాడు. రకరకాల దేశపటాల్ని ముందుపెట్టుకుని భూగోళం మీదున్న అన్ని ప్రాంతాల గురించీ తెలుసుకుంటూ ఉండటం అతనికి మహా ఇష్టమైన పని. భూగోళ శాస్త్రానికి సంబంధించిన లెక్కల్లోనూ దిట్ట. ఆకాశంలో కనబడే అన్ని నక్షత్రాలనూ, నక్షత్రమండలాలనూ అవలీలగా గుర్తుపట్టగలడు- అది వృషభరాశి, ఇది కర్కాటకం, అక్కడుండేది వృశ్చికం, ఆ పైన మకరరాశి -అంటూ తన చేతివేళ్ళను గుర్తుపట్టినంత సులభంగా అన్ని రాశులనూ పోల్చుకోగలడతను. అవి ఏ సమయాల్లో కనబడతాయో, ఏ దిక్కుల నుండి ఉదయిస్తాయో కూడా అతనికి కొట్టినపిండి. ఒక్కక్షణం అలా ఆకాశానికేసి చూస్తే చాలు, ఏది ఎక్కడుందో గుర్తుపట్టేస్తాడు శంకర్. అలా చెప్పగలిగిన యువకులు దేశంలో అరుదుగా కనబడుతున్నారు.

పరీక్షలయ్యాక కలకత్తా నుండి ఇంటికొచ్చేటప్పుడు ఈ విషయాలకు సంబంధించిన పుస్తకాలు బోలెడన్ని వెంట తెచ్చుకున్నాడు శంకర్. గంటల తరబడి వాటిని చదువుకుంటూ ఈ లోకాన్నే మర్చిపోతాడు. ఇంతలో హటాత్తుగా తన సమస్యలన్నీ గుర్తొస్తాయి-నాన్న అనారోగ్యమూ, ఇంట్లో దరిద్రమూ, అమ్మ మాట ప్రకారం తను జనపనార మిల్లులో ఉద్యోగానికి చేరటమూ...అంటే-ఇక తన కలల ప్రపంచం కూలిపోయినట్టే నన్న మాట.

శంకర్-పేరు పొందిన ఫుట్‌బాల్ ఆటగాడు. జిల్లాలో హైజంప్ ఛాంపియన్, గజ ఈతగాడు-అన్ని అర్హతలున్న తను చివరికి జనపనార మిల్లులో గుమాస్తా! పుస్తకమంత సైజులో ఉన్న ఓ సత్తుడబ్బాలో ఫలహారం కట్టుకుని, పొద్దున్నే లేచి, మిల్లు సైరన్ మోగక ముందే పరుగుపెట్టాలి. మధ్యాహ్నం ఇంటికొచ్చి, నాలుగు ముద్దలు నోటకుక్కుకుని రెండయ్యేలోగా మిల్లు చేరాలి. సాయంత్రం ఆరుగంటలకు సైరన్ మోగాకనే బయటపడటం. యవ్వనోత్సాహంతో ఉరకలెత్తే అతని హృదయానికి ఈ జీవితం మింగుడు పడటం లేదు. వాయువేగంతో దౌడుతీసే జవనాశ్వం బండి లాగుతూ బతకటమా? ఈ ఆలోచనకే అతని నెత్తురు తిరగబడుతోంది.

పొద్దు వాలుతోంది. ఒంటరిగా నది ఒడ్డున కూచున్న శంకర్ తలనిండా అంతులేని ఆలోచనలు. రెక్కలు విప్పుకుని స్వేచ్ఛగా ఎగిరిపోవాలి- ఎక్కడో భూమండలం అంచుల్లోకీ, ఊహకందని ప్రమాద తీరాల్లోకీ, సాహస యాత్ర చెయ్యాలి - లివింగ్ స్టన్, స్టాన్లీల్లాగా; హారీ జాన్సన్, మార్కోపోలో, రాబిన్సన్ క్రూసోల్లాగా. అతనికి చిన్నతనం నుండీ సాహసోపేతమైన జీవితమంటే మక్కువ. విదేశీ యువకులకు తప్ప, ఓ బెంగాలీ కుర్రవాడికి కలలోనైనా సాధ్యపడని సాహసయాత్రల గురించి కలలు కనేవాడు. తన లాంటి యువకులు గుమాస్తాలో, స్కూలు మాస్టర్లో, మహా అయితే డాక్టర్లో, లాయర్లో మాత్రమే కాగలరు. అభేద్యమైన మార్గాల్లోకీ, అంతు చిక్కని లోకాల్లోకీ పయనించటం వాళ్ళకు నెరవేరని స్వప్నంగా మిగలాల్సిందే.

ఆరాత్రి, వెస్ట్‌మార్క్ రాసిన ప్రసిద్ధ భౌగోళిక శాస్త్ర గ్రంథాన్ని ముందుపెట్టుకుని నూనె దీపపు మసక వెలుగులో చదవసాగాడతను. ఆ పుస్తకంలోని ఒక అధ్యాయమంటే అతనికి చాలా ఇష్టం. ప్రముఖ జర్మన్ పరిశోధకుడు, ఆంటన్ హాఫ్ట్‌మన్, ఆఫ్రికా ఖండంలోని అతి ఎత్తయిన పర్వతం-చంద్రగిరి శిఖరాన్ని అధిరోహించటాన్ని గురించి అందులో

వర్ణించారు. ఈ అధ్యాయాన్ని శంకర్ పదేపదే చదువుతూ ఉంటాడు. చదివిన ప్రతిసారీ తనను తాను హాఫ్ట్‌మన్‌గా ఊహించుకుని ఏదో ఒకనాడు తాను కూడా ఆ చంద్రగిరిని అధిరోహించాలని కలలు గంటాడు.

ఉత్తి కలలు! నిజమైన చంద్రగిరి శిఖరం ఎక్కడో సుదూర తీరాల్లో ఉన్నదని అతనికిప్పుడు తెలుసు. చంద్రమండలంలోని ఆ పర్వతం నేలకు దిగివస్తుందా?

ఆ రాత్రి అతనికొొక చిత్రమైన కల వచ్చింది. తన చుట్టూ దట్టంగా పరుచుకున్న వెదురు పొదల అరణ్యం, ఆ పొదల్ని నేలమట్టం చేస్తున్న అడవి ఏనుగుల మందలు. తన వెంట మరొక మనిషెవరో ఉన్నాడు–ఇద్దరూ కలిసి ఎత్తయిన పర్వతం మీదికి ఎక్కుతున్నారు. అదంతా చూస్తుంటే అచ్చంగా హాఫ్ట్‌మన్ వర్ణించిన చంద్రగిరి ప్రాంతం లాగానే ఉన్నది. అవే దట్టమైన వెదురు వనాలు, పెద్ద పెద్ద గుత్తులున్న ద్రాక్షతీగలు అల్లుకున్న మహావృక్షాల శాఖలూ, నేల మీదంతా తివాచీ పరిచినట్టుగా దట్టంగా రాలిన పండుటాకులూ, కొండ వాలులలో అక్కడక్కడా వ్యాపించిన మైదానాలూ, అల్లంత దూరాన అరణ్యపు మేలిముసుగును ధరించి, వృక్షాల సందుల నుండి తొంగిచూస్తూ, వెన్నెలలో స్నానించిన హిమ శిఖరపు ధావళ్యమూ. అడవి దద్దరిల్లేట్టుగా ఏనుగులు చేస్తున్న ఘీంకార ధ్వనులు అతనికి వినబడుతున్నాయి. ఆ భీకర ధ్వనికే మెలకువొచ్చి లేచి కూర్చున్నాడు శంకర్. బాగా తెల్లారి పోయింది, కిటికీ లోంచి ప్రసరిస్తున్న సూర్యకిరణాలు వెలుగుల వెల్లువలో గదిని ముంచెత్తుతున్నాయి.

ఓహ్! ఏం స్వప్నమది! వేకువ జామున వచ్చిన కలలు నిజమవుతాయట!

ఆ గ్రామంలో ఒక పురాతనమైన శిథిలాలయముంది. బెంగాల్ లోని కోటీశ్వరుల్లో ఒకరైన మదన్‌రాయ్ అనే జమీందారు చాలా కాలం కిందట

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1283**

* * *

**Read other books of Bibhutibhushan Bandopadhyay@**

**http://kinige.com/kbrowse.php?via=author&name=Bibhutibhusan+Bandyopadhyay&id=244**